Namasthe Telangana Dt 01/12/16.

# జాప్యం జరుగొద్దు

**పనులు త్వరగా పూర్తి చేయండి**

**హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు పనులపై సీఎం కేసీఆర్ సమీక్ష**

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్నదని సీఎం చెప్పారు. మెట్రో పనులపై ప్రగతిభవన్‌లో బుధవారం అధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. సమీక్ష

మిగతా 2వ పేజీలో

# జాప్యం జరుగొద్దు



మెట్రో రైలు పనుల పురోగతిపై ప్రగతిభవన్‌లో ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రమణ్యం, ప్రాజెక్ట్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఇతర అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

మొదటిపేజీ తరువాయి...

సందర్భంగా మెట్రో రైలు ప్రాజెక్టు పనుల పురోగతిని అధికారులను ఆయన అడిగి తెలుసుకొన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యను కొంత మేరకు తీర్చగలిగే మెట్రో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 2017 నవంబర్ నాటికి మియాపూర్-ఎల్బీ నగర్ మెయిన్ లైన్ పనులు పూర్తి చేయాలని, మిగతా పనులన్నీ 2018 ఆగస్టు నాటికి పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎల్ అండ్ టీ మెట్రో చైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యం, ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ శివానంద్, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎస్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.